28-04-2025
సోమవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 215 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB
జయభేరి



## కేసీఆర్ పిలుపుతో..
## యావత్ తెలంగాణ కదిలింది..
## ఓరుగల్లు గడ్డ మీద శపథం చేసింది!
## నిన్ను గద్దె దించేదాకా వదలము..

# ఇక కాస్కో.. రేవంతూ!

- బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభా ప్రాంగణం జనసంద్రంగా మారింది
- ఇసుకేస్తే రాలనంతగా జనసమూహం తరలివచ్చారు
- చీమల దండులా తలపిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభా ప్రాంగణం
- రాసి పెట్టుకోండి..
- మళ్లీ వచ్చేది బీఆర్ఏస్సే..
- ఎవ్వడు ఆపలేడు.. ఎవ్వరి తరం కాదు
- నా కళ్లముందే తెలంగాణ ఆగమైతుంటే..
- నాకు దుఃఖం కలిగిస్తోంది
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవేదన
- అన్యాయాన్ని, అక్రమాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ పై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న పోలీసులకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హెచ్చరిక

**ప్రజలను మభ్యపెట్టి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, పరిపాలనలో విఫలమైందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అవసరం తమకు లేదన్నారు. అయితే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీని ఆపడం ఎవరి తరం కాదన్నారు.**

**జయభేరి, ఎల్కతుర్తి:**

ప్రత్యేక తెలంగాణ కోసం నేను బయలుదేరిన నాడు కొందరు తనను వెటకారం చేశారని అన్నింటినీ అధిగమించి పోరాడి తెలంగాణ సాధించానని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. ఎల్కతుర్తిలో జరుగుతున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ స్థాపించిన నాటి విశేషాలను ఆయన పంచుకున్నారు. '1969లో మూగబోయిన తెలంగాణ ఉద్యమానికి మళ్లీ జీవం పోశాను. కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసమైన జలదృశ్యం వేదికగా టిఆర్ఎస్ ఆవిర్భావం జరిగింది. ఉద్యమ జెండాను దించితే నన్ను రాళ్లతో కొట్టి చంపమని ఆనాడు చెప్పాను. 60 ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ ప్రజలు ఎన్ని బాధలుపడ్డారో నాకు తెలుసు. కన్నతల్లిని, జన్మభూమిని మించిన స్వర్గం మరొకటి లేదని శ్రీరాముడు ఏనాడో చెప్పాడు. వలసవాదుల విష కౌగిలిలో నలిగిపోతున్న నా భూమికి విముక్తి కల్పించాలని భావించాను. తెలంగాణ విముక్తి కోసం ఒక్కడినే బయలుదేరాను. ఆనాడు కాంగ్రెస్, టిడిపిలో ఉన్న నేతలు పదవుల కోసం పెదాలు మూసుకొని కూర్చున్నారు. శాసనసభలో తెలంగాణ అనే పదం ఉపయోగించవద్దని రూలింగ్ ఇచ్చారు' అని కెసిఆర్ పేర్కొన్నారు.
ఇక ఆయన కాంగ్రెస్ పార్టీపై విమర్శల వర్షం కురిపించారు. ఆనాడు, ఈనాడు, ఏనాడైనా తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్ పార్టీనే. 1956లో బలవంతంగా ఆంధ్రతో కలిపింది జవహర్‌లాల్ నెహ్రూనే అని కెసిఆర్ ఎద్దేవా చేశారు. '1969లో తెలంగాణ ఉద్యమం వస్తే నిరంకుశంగా అణిచివేసింది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు తర్వాత మలిదశ ఉద్యమం ఉద్ధృతమైంది. సాగరహారం, వంటావార్పు సకల జనుల సమ్మె వంటి కార్యక్రమాలతో ఉద్యమం ఉద్ధృతం చేశాం. తెలంగాణ ఇస్తామని ప్రకటించి.. ఆంధ్రలో వ్యతిరేకత రాగానే వెనక్కి తగ్గారు' అని మండిపడ్డారు. ఇక బిఆర్ఎస్ పార్టీ అధికారంలో

...మిగతాది 2 లో

# ఔదార్యం చాటుకున్న రాష్ట్ర మంత్రి పొన్నం


- దుబాయ్‌లో ఆపదలో ఉన్న కార్మికుడికి ఆసరా



**జయభేరి, సిద్దిపేట :**

ఆయన పేరు చొప్పరి లింగయ్య సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వాసి. బతుకుదెరువు కోసం అప్పుల బాధ భరించలేక దుబాయ్ వెళ్ళాడు. గత వారం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ గల్ఫ్ కార్మికుడు చొప్పరి లింగయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సెల్ఫీ వీడియో ద్వారా విజ్ఞప్తి చేశాడు. దీంతో స్పందించిన

...మిగతాది 2 లో



# ఆమె డేటింగ్ యాప్‌లో పరిచయం.. లాడ్జ్‌కి తీసుకెళ్లాడు.. కట్ చేస్తే.. అమ్మాయిలూ..! మీకే ఈ అలెర్ట్...

మాకొక బాయ్ ఫ్రెండ్ కావాలి అంటూ సోషల్ మీడియాను, డేటింగ్ యాప్స్ నమ్ముకోకండి. నట్టేట మునిగిపోతారు. సమాజంలో ప్రస్తుతం జాదుగాళ్లు మోపయ్యారు. మిమ్మల్ని ఊహించని విధంగా చీట్ చేసి.. బయటకు కూడా చెప్పుకోలేని విధంగా మీ పరిస్థితిని దిగజారుస్తారు. అమ్మాయిల్ని శారీరంగా లోబరుచుకుని.. ప్లేట్ ఫిరాయించడం.. ఆడాళ్ల దగ్గర డబ్బులు తీసుకుని ముఖం చాటేయ్యడం.. ప్రేమించి మోసం చేసి మరొకర్ని

...మిగతాది 2 లో

# మరోసారి పహల్గామ్ ఉగ్రదాడిపై స్పందించిన ప్రధాని మోదీ!

పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన మన్ కి బాత్ కార్యక్రమంలో తీవ్రంగా ఖండించారు. దాడిలో మృతి చెందినవారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న కోపాన్ని ప్రస్తావిస్తూ, దాడికి పాల్పడిన వారికి కఠిన శిక్ష పడుతుందని హామీ ఇచ్చారు.
జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన భయంకరమైన దాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావించారు. పహల్గామ్ దాడి గురించి ప్రధానమంత్రి మాట్లాడుతూ.. ఈ రోజు నేను మీతో మన్ కీ బాత్ గురించి మాట్లాడుతున్నప్పుడు నా గుండెల్లో తీవ్ర బాధ ఉంది. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద సంఘటన దేశంలోని ప్రతి పౌరుడిని బాధపెట్టింది.

...మిగతాది 2 లో





# శాంతి చర్చల కమిటీ నేతలు కలిశారు

మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని కోరారు. నక్సలిజాన్ని సామాజిక కోణంలోనే మా ప్రభుత్వం చూస్తున్నది. దానిని శాంతిభద్రతల అంశంగా పరిగణించకూడదన్నది. మా ప్రభుత్వ విధానం అని వారికి వివరించాను. ఈ అంశం పై గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపిన అనుభవం ఉన్న సీనియర్ నేత జానారెడ్డి సలహాలు, సూచనలు తీసుకుంటామని వారికి చెప్పాను. మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వారికి హామీ ఇచ్చాను. శాంతి చర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, దుర్గాప్రసాద్, జంపన్న, రవి చందర్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ కొత్త సీఎస్‌గా రామకృష్ణారావు

- నెలాఖరున రిటైర్ కానున్న సీఎస్ శాంతికుమారి



2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఇక కాస్కో.. రేవంతూ!

ఉన్నప్పుడు అమలు చేసిన పథకాల గురించి మాట్లాడుతూ.. 'సాధించుకున్న తెలంగాణలో ప్రజలు దీవించి పదేళ్ల పాటు అవకాశం ఇచ్చారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాం. సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి సాగుభూమిని గణనీయంగా పెంచాం. మూడేళ్లలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాం. పంజాబ్ తలదన్నేలా పండే పంటల తెలంగాణను నిర్మించుకున్నాం. షేర్‌షా కాలం నుంచి స్వాతంత్ర్యం వచ్చే వరకూ రైతుల నుంచి ఎన్నో పన్నులు వసూలు చేశారు. రైతుల వద్ద నుంచి పన్నులు వసూలు చేసిన వాళ్లు తప్ప రైతులను ఆదుకొనే వారు లేరు. రైతులను ఆర్థికంగా ఆదుకోవాలనే రైతు బంధు పథకం తీసుకువచ్చాం. బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు పథకం నిరాటంకంగా అమలైంది. వానాకాలం, యాసంగి పంటలకు సకాలంలో రైతు బంధు జమ చేశాం. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణలక్ష్మి, చేపల పెంపకం వంటివి అమలు చేశాం. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించి ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చేశాం' అని అన్నారు. ఎన్నో అద్భుతాలు సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి బీమార్ వచ్చిందని కెసిఆర్ తెలిపారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేతలు ఎన్నెన్నో చెప్పారని.. నకిలీ గాంధీలు వచ్చి ఎన్నో హామీలు ఇచ్చారని ఆయన విమర్శించారు. 'పింఛను రూ.2వేలు ఉంటే కాంగ్రెసోళ్లు రూ.4వేలు ఇస్తామన్నారు. మేం రైతుబంధు రూ.10వేలు ఇస్తే.. రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పారు. చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ ఒక్క సంతకంతో రద్దు చేస్తామని చెప్పారు. ధాన్యం తడిసినా.. మొలకలు వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు చేసేది. కళ్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని అన్నారు. కానీ, ఇప్పటికీ పింఛన్లు పెరగలేదు. రుణమాఫీ జరగలేదు. కాంగ్రెస్ నేతలు ఎన్నో మాటలు చెప్పి ప్రజలను ఏమార్చారు' అని కెసిఆర్ ధ్వజమెత్తారు.

## తెలంగాణ కొత్త సీఎస్‌గా రామకృష్ణారావు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పదవి కాలం ఏప్రిల్ 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో తాజాగా తెలంగాణ ప్రభుత్వం కొత్త సీఎస్ ను ఎంపిక చేసింది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై గత కొంతకాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది. చివరికి రామకృష్ణారావు పేరును ఖరారు చేసింది. సీనియారిటీ జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు ఆరుగురు అధికారులు రేసులో ఉన్నారు. తుది జాబితాను పరిశీలించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించాలని నిర్ణయించింది. 2014 నుంచి ఆర్థికశాఖ బాధ్యతలను నిర్వర్తిస్తున్న రామకృష్ణరావు.. ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకోవడం, కేంద్ర నుంచి నిధులు రాబట్టడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ఇతర అవసరాల దృష్ట్యా రామకృష్ణారావును సీఎస్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఔదార్యం చాటుకున్న మంత్రి పొన్నం

మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా ఫ్లైట్ టికెట్ కొని పంపించారు. స్వదేశానికి లింగయ్యను రప్పించారు. అప్పుల బాధ భరించలేక చొప్పరి లింగయ్య గల్ఫ్ దేశానికి వలస వెళ్లాడు. అక్కడ పారగాన్ కంపెనీలో ఉద్యోగమనే వెళ్ళిన చొప్పరి లింగయ్యకు మొదట్లో బాగానే ఉన్నా, తరువాత ఆరోగ్యం క్షీణించి నడవలేని పరిస్థితుల్లో అనారోగ్యం పాలయ్యాడు. భారతదేశానికి తిరిగి రావాలన్న పాస్‌పోర్ట్ కంపెనీ వాళ్ల దగ్గర ఉండిపోవటంతో.. గతి లేని పరిస్థితిలో తన ధీనగాథను సెల్ఫీ వీడియోలో వివరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ వేడుకున్నారు. లింగయ్యది సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అవ్వటంతో మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి లింగయ్యను ఇక్కడికి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేశారు. గల్ఫ్ ఎన్నారై సంఘాలతో ఎంబసీతో సంప్రదింపులు చేసిన ఎన్ఆర్ఐ సంఘాలు లింగయ్య పని చేస్తున్న కంపెనీకి వెళ్లి కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి డాక్యుమెంటేషన్ ప్రాసెస్ పూర్తి చేసి భారత్‌కు పంపేందుకు ఏర్పాటు చేశారు. చొప్పరి లింగయ్య కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఎన్నారై అడ్వైజరీ కమిటీ మొత్తం వ్యవహారం సమన్వయం చేశారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న తనకి బాగోగులు చూసుకోవడానికి పంపించి, ఫ్లైట్ టికెట్ డబ్బులు చెల్లించి స్వగ్రామానికి తీసుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు చొప్పరి లింగయ్య, ఆయన కుటుంబ సభ్యులు.

## అమ్మాయిలూ..! మీకే ఈ అలెర్ట్...

పెళ్లాడే చీటర్స్‌ని మీరు ఇప్పటివరకు చూశాం.. ఇప్పటివరకు చూడని కొత్త తరహా క్రైమ్ కహాని...

కోనసీమకు చెందిన యువతి ఉద్యోగ ప్రయత్నాల్లో భాగంగా బెజవాడ వచ్చి ఓ హాస్టల్‌లో ఉంటోంది. ఆమెకు డేటింగ్ యాప్‌లో ఓ యువకుడు నెల రోజుల క్రితం పరిచయం అయ్యాడు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య చాట్ నడిచింది. మత్తైన మాటలు చెబుతూ ఆమెను తన దారికి తెచ్చుకున్నాడు. మాటలతో మేడలు కట్టి.. నా మహారాణివి నువ్వే అన్నాడు. పరిణితి లేకపోవడంతో ఆ యువతి అతడిని నమ్మింది. తన సర్వస్వం అతడే అని భావించింది. పూర్తిగా అతని మాయలో పడిపోయింది. ఈ క్రమంలో ఏకాంతంగా గడుపుదాం రమ్మని ఆమె ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేశాడు. చనువుగా మాట్లాడి ఆమెను ట్రాప్ చేసి.. ఏప్రిల్ 22, మంగళవారం సాయంత్రం మాచవరంలో గల ఓ హోటల్‌కి రమ్మన్నాడు. హోటల్‌లోకి వెళ్లగానే.. తన యాక్షన్ ప్లాన్ అమలు చేశాడు ఆ కన్నింగ్ ఫెల్లో. కత్తితో బెదిరించి.. యువతి దుస్తులు విప్పేసి.. వాటితోనే ఆమె కాళ్లు, చేతుల కట్టేసి.. ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు తీసుకొని హోటల్‌నుంచి పారిపోయాడు. కొంత సమయానికి అతి కష్టం మీద కట్లు విప్పుకున్న యువతి.. హోటల్ నిర్వాహకుల సహకారంతో మాచవరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే, సదరు యువకుడు తన వివరాలు బయటకు పొక్కకుండా పక్కాగా ప్లాన్ చేసుకున్నాడు. తన ఫోన్ నెంబర్ కానీ ఇతర వివరాలు కానీ చెప్పకుండా సోషల్ మీడియా, డేటింగ్ యాప్స్ ఎంచుకుని అమ్మాయికి వల వేసినట్లు పోలీసులు చెప్పారు. అయితే సెల్‌ఫోన్ లొకేషన్, సీసీ టీవీ విజువల్స్ సాయంతో నిందితుడు కిలారి నాగతేజను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతను బాపట్లకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. నిందితుడికి గతంలో కూడా ఇలాంటి క్రైమ్ హిస్టరీ కలిగి ఉందని.. జైలుకు కూడా వెళ్లి వచ్చినట్లు నిర్ధారించారు. అమ్మాయిలు బయటకు చెప్పుకోలేరని.. నిందితుడు ఈ రకంగా ప్లాన్ చేసి చేశాడని పోలీసులు చెబుతున్నారు. సోషల్ మీడియాలో పరిచయం అయ్యే అజ్ఞాత వ్యక్తులను అస్సలు నమ్మవద్దని సూచిస్తున్నారు. చూశారుగా ఈ కన్నింగ్ ఫెల్లో ఎంత పని చేశాడో.. అమ్మాయిలూ జర భద్రం..!

## ఉగ్రదాడిపై స్పందించిన మోదీ!

ఈ ఉగ్రవాద దాడి చిత్రాలను చూసిన తర్వాత ప్రతి భారతీయుడి రక్తం మరిగిపోతోందని నాకు తెలుసు. పహల్గామ్‌లో జరిగిన ఈ దాడి ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారి నిరాశను, వారి పిరికితనాన్ని చూపిస్తుంది. ఉగ్రవాదులు, దాని వెనుక ఉన్నవారు కశ్మీర్ మళ్ళీ నాశనం కావాలని కోరుకుంటున్నారు. అందుకే వారు ఇంత పెద్ద కుట్ర చేశారు. ఉగ్రవాదంపై జరుగుతున్న ఈ యుద్ధంలో దేశ ఐక్యత, 140 కోట్ల మంది భారతీయుల సంఘీభావం మనకు అతిపెద్ద బలం. బాధిత కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడికి ప్రగాఢ సానుభూతి ఉందని ఆయన అన్నారు. అతను ఏ రాష్ట్రానికి చెందినవాడైనా, ఏ భాష మాట్లాడినా, ఈ దాడిలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారి బాధను అంతా అనుభవిస్తున్నాడు. కశ్మీర్‌లో శాంతి తిరిగి వస్తున్న సమయంలో పాఠశాలలు, కళాశాలల్లో ఉత్సాహం నెలకొంది. నిర్మాణ పనులు అపూర్వమైన వేగం పుంజుకున్నాయి, ప్రజాస్వామ్యం బలపడుతోంది, పర్యాటకుల సంఖ్యలో రికార్డు పెరుగుదల ఉంది, ప్రజల ఆదాయం పెరుగుతోంది, యువతకు కొత్త అవకాశాలు వస్తున్నాయి ఇలాంటి విషయాలు దేశ శత్రువులు, జమ్మూ కశ్మీర్ శత్రువులకు నచ్చలేదు. ఈ ఉగ్ర దాడి తర్వాత దేశం మొత్తం ఒకే గొంతులో మాట్లాడుతుంది ప్రధాని అన్నారు. భారతదేశ ప్రజల్లో ఉన్న కోపం ప్రపంచవ్యాప్తంగా ఉంది. ఈ ఉగ్రవాద దాడి తరువాత, ప్రపంచం నలు మూలల నుండి సంతాప సందేశాలు నిరంతరం వస్తున్నాయి. ప్రపంచ నాయకులు కూడా నాకు ఫోన్ చేశారు, లేఖలు రాశారు. ఈ హేయమైన ఉగ్రవాద దాడిని అందరూ తీవ్రంగా ఖండించారు. బాధిత కుటుంబాలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని మరోసారి హామీ ఇస్తున్నానని ప్రధానమంత్రి అన్నారు. ఈ దాడికి పాల్పడిన నిందితులకు, కుట్రదారులకు కఠినంగా సమాధానం చెబుతామని హెచ్చరించారు.

# ఒక్క నిమిషం ఆలోచించండి

## కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం దగా..

## ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వని బిజెపి..

ఏడాదిన్నర కాలంలో నా గుండె కాలిపోయింది దుఃఖం వస్తుంది బాధగలుగుతుంది..
25 సంవత్సరాల రజదోత్సవంలో కాశ్మీర్లో చనిపోయిన టూరిస్ట్ ల కోసం ఒక నిమిషం సంతాప సభ నిర్వహించారు కేసీఆర్
"జయభేరి" కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ రాజకీయ సమగ్ర విశ్లేషణలో ముందుగానే పసిగట్టిన రాజకీయ సమగ్ర కథనం.. నిజమైంది...



✍ జయభేరి, హైదరాబాద్ :

రాజకీయ ముఖ్యమంత్రి కేసీఆర్ రజతోత్సవ సభలో మాట్లాడిన మాటలు.. సంవత్సరం నర కాలం పాటు ఆయన మౌనంగా ఎందుకు ఉన్నాడు ఇప్పుడు తెలంగాణ ప్రజలందరికీ అర్థమైంది. ఏడాదిన్నర అవును 25 సంవత్సరాల టిఆర్ఎస్‌ోత్సవంలో కేసీఆర్ మరొక్కసారి తెలంగాణ ప్రజలకు పార్టీ ఎలా పుట్టిందో అప్పటి స్థితిగతులు ఏమిటో తెలియజేశారు. అనుకున్నట్టుగానే.. కెసిఆర్ ప్రసంగం రజతోత్సవంలో సప్పగానే సాగిందని చెప్పాలి.. ఎందుకంటే ఉద్యమాన్ని కాలం నాటి భావజాలాన్ని మళ్లీ ఆయన మోసుకొచ్చే ప్రయత్నం చేశారు. కనీసం ఉద్యమ కాలంలో నిరాశ వాదులకు మళ్లీ మొండి చెయ్యే చూపించారు.. కనీసం వారిని గుర్తు చేసుకున్న పాపాన పోలేదు. రాష్ట్రం కోసం అందరూ కష్టపడ్డారు అంటూ చెప్పుకొచ్చిన కేసీఆర్ కాంగ్రెస్ పార్టీపై విజ్ఞప్తి పోశారు. నిజానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోతే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా అని ఆలోచింపజేసేలా ప్రజలకు కేసీఆర్ ప్రసంగం కొనసాగింది..

కెసిఆర్ మాట్లాడినంత సేపు ఆయన పరిపాలించిన పది సంవత్సర కాలంలో సుభిక్షంగా సాగినట్టు సంక్షేమ పథకాలు అన్నిటిని మరొకసారి నెంబర్ వేసుకున్నాడు. అంతేకానీ జరిగిన తప్పిదాన్ని మాత్రం ఆయన ఒప్పుకోలేదు. టిఆర్ఎస్కు 25 సంవత్సరాలు అయినాయా? బీఆర్ఎస్ కు 25 సంవత్సరాల అయినాయా ?అనే ఆలోచనతో ప్రజలు తికమక పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ 420 వాగ్దానాలు చేసిందని కాంగ్రెస్ పార్టీ దగా మోసం చేసిందని గోల్మాల్ చేసిందని అబద్ధాలు చెప్పిందని ఇలా ఒక్కొక్క మాటలు కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాట నీటి మూటలుగా కనిపించాయి... ఇదే కేసీఆర్ రాష్ట్రం కోసం శ్రీమతి సోనియా గాంధీ కాళ్లపై పడిన ఫోటోలు సోషల్ మీడియాలో ప్రజలు చూడలేదా? టిఆర్ఎస్ పార్టీ కాదు అది వెలమల పార్టీ అని ఇప్పటికే ప్రజల్లో మారుమొగుతున్న కనీసం కెసిఆర్ ఉద్యమనాటి సమయంలో ఆయన వెంట నడిచిన ఉద్యమకారులను ఆయన ఏనాడు మరిచిపోయాడని మరొకసారి రుజువు చేశాడు. కెసిఆర్ లేకుంటే తెలంగాణ లేదు అనేలా మరొకసారి కెసిఆర్ తన ప్రసంగంలో ప్రస్తావించినప్పటికీ అటువైపు పోలీసులను కూడా సుతిమెత్తగా వార్నింగ్లతో సరిపెట్టుకున్నాడు. తగదునమ్మా అన్నట్టు ఎర్రబెల్లి దయాకర్ రావు కూడా పోలీసులపై రిక్వెస్ట్ చేస్తూనే వార్నింగ్ టైపులో పోలీసులను హెచ్చరించాడు.

కెసిఆర్ ఏడు గంటలకు మొదలుపెట్టిన సభ దాదాపు 50 నిమిషాల పాటు సాగిన ఆయన ప్రసంగం అంతగా తెలంగాణ ప్రజలను ఆకట్టుకోలేదు. ఎందుకంటే తాను పది సంవత్సరాలు పరిపాలించిన సమయంలో మిషన్ భగీరథ మిషన్ కాకతీయ రైతుబంధు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు భరోసా రైతు భీమా ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు తాను అందించానని చెబుతూనే కాంగ్రెస్ పార్టీ అన్నింటిని తుంగలో తొక్కి అబద్ధాల నీటి మూటలతో ఏడాదిన్నర కాలం వ్యర్థమైపోతుందని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని మూడు సంవత్సరాలు పరిపాలన కొనసాగించాలని ఎద్దేవా చేశాడు. తెలంగాణ రాష్ట్రాన్ని 60 ఏళ్ల పరిపాలనలో ఉమ్మడి ప్రభుత్వం చేసిన ఆగడాలు అన్ని ఇన్ని కావు కరెంటు పోతది భూములు ధరలు పడిపోతాయి అని చెప్పినప్పటికీ పడిపోయిన అంటూ ప్రజలను ఉద్దేశించి మరొకసారి ప్రజలను ఆశావాహులుగా తనవైపు మళ్లించుకునే ప్రయత్నం చేశాడు. కెసిఆర్ ప్రసంగం ప్రజలని అంతగా ఆకట్టుకున్నట్టుగా కనిపించలేదు... ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూసిన కేసీఆర్



✍ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత

ప్రసంగం చప్పగానే సాగింది.

**ప్రజలతో ఆయన మాట్లాడుతూ ఉద్యమ జెండా దించితే నన్ను రాళ్లతో కొట్టండి అనే మాటను మరొకసారి గుర్తు చేసుకుంటూ కచ్చితంగా నేను పోరాటం చేస్తాను అని చెబుతూనే వచ్చేది మళ్లీ టిఆర్ఎస్ పాలనే అంటూ తమ ధీమాను వ్యక్తం చేసుకున్నప్పటికీ ప్రజలపై చురకలు అంటించాడు గాడిది గడ్డి వేసి ఆవుకి పాలు పిండుతాను అంటే ఎట్టా? కత్తి వేరే వాళ్ళ చేతికిచ్చి యుద్ధం నన్ను చేయమంటే ఎట్లా? అంటూ మనం ముందుగానే అనుకున్నట్టుగా కేసీఆర్ తన ప్రసంగంలో జయభేరి సమగ్ర విశ్లేషణలో చెప్పినట్టుగానే జరిగింది. ఓట్లు ఎప్పుడు వస్తాయని ప్రజలు ఎదురుచూస్తున్నారంటూ ప్రజలకు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ మళ్ళీ కేసీఆర్ వస్తేనే తెలంగాణ బాగుపడుతది అన్నట్టుగా ఆయన ప్రసంగం కొనసాగింది. ఒక సంవత్సరం నర అధికారం లేకపోయేసరికి కేసీఆర్లో ఆవేదన దుఃఖం గుండెలో మంట అసహనం అంతా రజతోత్సవ సభలో బయటపడింది. ఒక్క నాయకుడు కూడా మాట్లాడే అవకాశం కల్పించలేదు. కేవలం ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభ ఉపన్యాసం ఇచ్చినప్పటికీ అది ఒక పాఠం మాదిరిగానే చదివి చక చక వెళ్ళిపోయాడు... తెలంగాణ ప్రజలు గతంలో కేసీఆర్ మాటలను ఎంత శ్రద్ధగా ఆలకించారో అలా రజతోత్సవ సభ లో కూడా అంతా హుషారు ఎక్కేలా కేసీఆర్ మాట్లాడలేకపోయారు.**

చివరగా బీజేపీ ప్రభుత్వాన్ని కఘర్ ఆపరేషన్ ఆపి నక్సలైతతో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ బీజేపీపై సెటైరికల్ కామెంట్లు చేశాడు... ఇక రాష్ట్ర కాంగ్రెస్ పార్టీని అనుసరిస్తున్న విధి విధానాలను తప్పుపడుతూ హెచ్సీయూ భూములను అమ్మేస్తుంది రేపు ఉస్మానియా భూములను కూడా అమ్మేస్తుంది అంటూ ప్రజలను నమ్మే ప్రయత్నం చేసిన ఆయన ప్రసంగాన్ని ఆలకిస్తున్న వాళ్ళు ముక్కున వేలేసుకొని పక్కున నవ్వారు... ఎందుకంటే ప్రజలందరికీ తెలుసు హెచ్ సి యు భూమి అది విశ్వవిద్యాలయం ది కాదని ప్రభుత్వాన్నిదని దాన్ని కూడా తనవైపు తిప్పుకునేలా ప్రసంగాన్ని మలుచుకున్నాడు కెసిఆర్. ఇంతకంటే దారుణమైన మాటలు ఇంకోటి ఉంటాయా అనే విధంగా కేసీఆర్ ప్రసంగం సాగింది... ఇక గోదావరి కృష్ణ నీళ్ల కోసం తానంతగా కష్టపడ్డాడు 10 సంవత్సరాల కాలంలో రైతులు ఎంత సుఖంగా ఉన్నారో చెప్తూ నేటి పరిస్థితిని రైతులకు వడ్లు కొనలేని పరిస్థితిని ఎక్కడికక్కడ ఎండగట్టారు... ఏది ఏమైనా కెసిఆర్ ప్రసంగం ఆయన వయసుకు తగ్గట్టుగానే చెప్పబడిందని అభిప్రాయాలు తెలంగాణ ప్రజలకు అర్థమయ్యేలా కనిపించింది.

# వాసవి కాలనీలో దర్జాగా అక్రమార్కుడి స్వైర్య విహారం

- ప్రభుత్వ అధికారి అక్రమ నిర్మాణం
- జి హుజూర్ అంటూ కొమ్ముకాస్తున్న సరూర్ నగర్ టౌన్ ప్లానింగ్
- అండదండగా స్థానిక కాంగ్రెస్ నాయకుడు
- కాసులు ఇస్తే చాలు అంటున్న సరూర్నగర్ టౌన్ ప్లానింగ్



✍ జయభేరి, ఎల్బీనగర్ :

సరూర్ నగర్ టౌన్ ప్లానింగ్ అధికారుల కాసుల కక్కుర్తి అక్రమార్కులకు వరంగా మారింది. సర్కిల్ పరిధిలోని వాసవి కాలనీలో ఒక ప్రభుత్వ అధికారి దర్జాగా అక్రమ నిర్మాణాన్ని తొడగొట్టి మరి పూర్తి చేసే పనిలో నిమగ్నమయ్యాడు. ఇతగాడికి స్థానిక కాంగ్రెస్ నాయకుడు పూర్తిగా అండదండలందిస్తూ ప్రభుత్వాన్ని నష్టపరచడానికి సిద్ధమయ్యాడు. కాంగ్రెస్ పాలనలో అక్రమార్కులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూలు విదుల్చుతుంటె మరోవైపు స్థానిక నాయకుడు తమ పార్టీ సిద్ధాంతానికి వ్యతిరేకంగా అక్రమార్కుడికి వంత పాడుతున్నాడు. ఇక టౌన్ ప్లానింగ్ కూడా ఈ అక్రమార్కులతో జతకట్టి అక్రమ నిర్మాణాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడానికి తమ వంతు సహకారాన్ని నిస్సిగ్గుగ అందిస్తున్నారు. సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమార్కుల నిర్మాణాలు దర్జాగా దర్శనమిస్తున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం ఆమ్యామ్యాలు పుచ్చుకుంటూ తమకేం తెలీదు అన్నట్టు నటన చాతుర్యం ప్రదర్శించడంలో దిట్టగా మారిపోయారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు మంచి చేయాల్సిన వీరు ప్రజలను పీడించడంలో పీ హెచ్ డి చేశారు. పైసలిస్తే చాలు ఎంతటి నీచానికై నా పాల్పడుతూ అక్రమార్కుల మోచేతి నీళ్లు తాగుతూ వారికి సలాం కొడుతూ తమ వక్రబుద్ధిని చాటుకుంటున్నారు. ఇకపోతే ప్రస్తుత ఈ అక్రమ నిర్మాణం చేసే వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ అదే ప్రభుత్వానికి ఒక శకునిల తయారై ప్రభుత్వాన్ని నష్టపరచడంలో సిద్ధహస్తుడిగా మారిపోయాడు. సర్కిల్ పరిధిలో కమిషనర్ ఏం చేస్తున్నారనేది ఎవరికీ తెలియని మిలియన్ డాలర్ల ప్రశ్న. సుమారు వందకు పైగానే ఈ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయంటే వీరి లంచాల బాగోతం ఏ స్థాయిలో వర్ధిల్లుతుందో అర్థం చేసుకోవచ్చు. వాసవి కాలనీ ప్రధాన రహదారిపై ఈ అక్రమ నిర్మాణం ఇంత దర్జాగా ముందుకు సాగడానికి కారణమైన టౌన్ ప్లానింగ్ అధికారులను వెంటనే విధుల నుంచి తొలగించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ అక్రమ నిర్మాణం పై వెంటనే చర్యలు చేపట్టి కూల్చివేయాలని వారు అభిప్రాయపడ్డారు.

## మరణం నాకు మంచి స్నేహితుడు

**నేను బ్రతికున్నంత వరకే నా ప్రస్థానం....
ఎందుకంటే కష్టం కన్నీళ్లు బాధ ఇవేవీ కలిగించాడు...
ఎవ్వరిని తనతో పాటు తీసుకు వెళ్లనే వెళ్ళడు
మానవ జీవితంలో మన ప్రయాణం ఎప్పుడూ ఒంటరే అని
చెప్పకనే చెప్తాడు...
ఏదో ఒక కారణం చూపెట్టి తనే తనపై నింద వేసుకుని
మోస్తాడు.. చిన్న పెద్ద తేడా చూడడు, ఉన్నోళ్లు లేనోళ్ళు అనే
తారతమ్యం చూపడు.. కాలం తో కలిసి పయనిస్తాడు.. అదే
కాల గర్భంలో కలిపేస్తాడు.. జాలి దయ చూపడు..
నిజాయితీగానే పని కానించేస్తాడు
అందుకే మరణానికి భయపడను.. నా పంథా నేను మార్చుకోను..
ముక్కుసూటిగానే నా అక్షరం పదమెక్కిన ఆయుధం...**

కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ కవి, రచయిత, గాయకులు, ఉద్యమకారులు,
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్టు అవార్డు గ్రహీత,
గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత



# తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష బీఆర్ఎస్

- దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు రజతోత్సవ శుభాకాంక్షలు
- మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అభివర్ణించారు.ఆదివారం బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సందర్భంగా దేవరకొండ మండలం కొండబీమన పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు రజతోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆత్మ బలిదానాలు చేసుకున్న ఉద్యమకారులను. ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అమరవీరుల ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించింది 24 ఏండ్లు పూర్తి అయ్యాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గా ప్రమాణం చేసి పదవీ బాధ్యతలను చేపట్టిన ఉద్యమనాయకుడు, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ప్రజారంజాక పాలన అందించారని అన్నారు. అనేక ప్రజాసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేశారని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని విమర్శించారు. రేవంత్ సర్కార్ పాలనతో ప్రజలు విసుగు చెందారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ పాలన కోసమే ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో గెలుపొంది బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా వరంగల్ లోని ఎల్కతుర్తి వద్ద నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు దేవరకొండ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యువత పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# చరిత్రలో నిలిచిపోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభ

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

స్వరాష్ట్రం కోసం పుట్టిన జెండా.. పోరాడి సాధించిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన జెండా.. తెలంగాణ ఆత్మగౌరవ జెండా మన BRS పార్టీ జెండా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఓరుగల్లు బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉప్పల్ నుండి భారీగా తరలివెళ్లిన BRS పార్టీ నాయకులు కార్యకర్తలు.

# మాట్లాడడానికి కొంచెం భయం

- ఏ వి ఆర్ స్పోకెన్ ఇంగ్లీష్ ట్యుటోరియల్ ప్రారంభించిన.. v3 న్యూస్ చైర్మన్ కాచం సత్యనారాయణ..!
- స్పోకెన్ ఇంగ్లీష్ ట్యుటోరియల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి) కడారి శ్రీనివాస్..



**జయభేరి, హైదరాబాద్ :**

నవీన నాగరికత సమాజంలో భాష అనే ఇది చాలా ముఖ్యం. అందులోనూ ఇంగ్లీష్ భాష నేర్చుకోవడం ప్రతి ఒక్కరికి లింగబేదం లేకుండా వయస్సు తో నిమిత్తం కాకుండా ప్రతి ఒక్కరూ ఇంగ్లీష్ భాషను నేర్చుకోవాలని ఆకాంక్షించారు. అంతే కాకుండా హయత్ నగర్ సర్కిల్లో మన వెళ్లే దారిలోనే ఏ వి ఆర్ స్పోకెన్ ఇంగ్లీష్ ను నడిపిస్తున్న అన్నమ ల్ల శ్రీకాంత్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఏవిఆర్ స్పోకెన్ ఇంగ్లీష్.. నడిపిస్తున్న శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఇంగ్లీష్ భాషను నేర్చుకొని తమ గౌరవాన్ని పెంచుకోవాలని అందుబాటులోనే స్పోకెన్ ఇంగ్లీష్ కోర్స్ నేర్పుతున్నానని వీలైన వారు కాల్ చేసి రావచ్చు అని తెలిపారు. క్లాసులు నడుస్తున్న సందర్భంగా ఆసక్తి గలవారు ఈ నెంబర్లో సంప్రదించగలరన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కడారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇంగ్లీష్ భాష అందరికీ అర్థం అవుతుంది కానీ మాట్లాడడానికి కొంచెం భయం మనకు ఎలాగూ ఉంటుంది. ఆ భయం వణుకు పోవాలంటే ఇలాంటి మాస్టర్స్ దగ్గర ఇంగ్లీష్ భాషను పర్ఫెక్ట్ గా నేర్చుకోవాలని అభిప్రాయపడ్డారు.



# తరలింపుకు రీసర్వే జరగడం శుభపరిణామం

- పెందుర్తి జనసేన నాయకురాలు గొన్న రమాదేవి

**జయభేరి, పరవాడ:**

గత 20 ఏళ్ల నుండి తాడి ప్రజలు కోరుతున్న కోరిక తమ గ్రామ తరలింపుకు శనివారం రీసర్వే బృందాలు రావడం శుభ పరిణామం అని పెందుర్తి జనసేన నాయకురాలు గొన్న రమాదేవి అన్నారు.గత 20 ఏళ్లుగా కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నామంటూ తమ గ్రామాన్ని తరలించాలంటూ తాడి ప్రజలు చేస్తున్న పోరాటం తనకు బాగా తెలుసునని అన్నారు.గతంలో తాడి తరలింపు చేయాలంటూ తాను ఎన్నోసార్లు ప్రకటనలు చేసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను స్వయంగా కలిసి తాడి తరలింపు చేయాలని కోరానని, అయితే ఎమ్మెల్యే అవుతూనే పెందుర్తి నియోజకవర్గం లో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న పంచకర్ల రమేష్ బాబు మరోపక్క దీర్ఘకాలిక సమస్యలను పరిష్కారం చేయడం కోసం చేస్తున్న కృషి పెందుర్తి ప్రజలు గుర్తించాలన్నారు. అసెంబ్లీలో ఇప్పటికే తాడి తరలింపు పై ప్రకటన చేసి, అధికారులపై ఒత్తిడి తెచ్చి, మంత్రులు ముఖ్యమంత్రి ని కలిసిన ప్రతిసారి తాడి తరలింపు పై మాట్లాడుతూ ఇప్పటికీ తాడి తరలింపుకు ప్రతిపాదనలో రావడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. పెందుర్తి ప్రజలు ఎమ్మెల్యే పంచకర్లపై పెట్టుకొన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన పని తాను చేసుకుని వెళ్తున్నారని అని అన్నారు. జనసేన పార్టీలో నాయకులుగా ఉంటూ పవన్ కళ్యాణ్ అభిమానులుగా, పంచకర్ల వెంట వెన్నంటి నడిచే ఆయన సైన్యం గా గర్విస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

# నిరుపేద ముస్లిం మహిళకు పెండ్లికి ఆర్థిక సహాయం



**జయభేరి, వర్గల్, ఏప్రిల్ 27 :**

నిరుపేద ముస్లిం మహిళలకు పెండ్లికి ఆర్థిక సహాయం చేసి అండగా శ్రీ నూతన గౌడ సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండుకాడి వెంకటేష్ గౌడ్ నిలిచారు. వర్గల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన ముస్లిం కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి తన దృఢత్వాన్ని చాటుకున్నారు .దయానియ స్థితిలో ఉన్న ఆ పేద కుటుంబాని అదుకోవడానికి చిరు సహాయం అందించామన్నారు. వీలైనంత వరకు సహాయం చేస్తానని వారు తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- ఒక చోట చేరి సందడి చేసిన పూర్వ విద్యార్థులు
- ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**జయభేరి, ఏప్రిల్ 27:**



అలియాబాద్ లోని బ్రిందా కన్వెన్షన్ హాల్లో అలియాబాద్ లోని ఉన్నత పాఠశాలలో చదువుకున్న 198485 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. అయితే ఇదే పాఠశాలలో చదువుకున్న సీనియర్ ఉద్యమ కారులు అఫ్జల్ ఖాన్ ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకొని పాత గుర్తులను అనుబంధాలను కలిసి పంచుకున్నారు. అనంతరం నాడు పాఠాలను బోధించిన ఉపాధ్యాయులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఏది ఏమైనా ఇన్నిసంవత్సరాల తర్వాత అందరూ ఒకచోట కలుసుకొని సందడి చేయడం ఎంతో సంతోషంగా ఉందని పలువురు పేర్కొన్నారు. అనంతరం అందరు కలిసి సంతోషంగా భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో బాల్ శెట్టి, మసున లక్ష్మీ నారాయణ, ఎల్లయ్య, బల్ రామ్, వీరారెడ్డి, నాగరాజు, దిలీప్ కుమార్, నర్సింగ్ రావు, ప్రత్యుమ్న రెడ్డి, కట్ట బాలకృష్ణ, శ్రీనివాస్, రమాదేవి, పర్వీన్, శోభారాణి, మహేష్, రమేష్, నర్సింహా రెడ్డి, టి.నారాయణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ శత జయంతి వారోత్సవాలు

**జయభేరి, ఏప్రిల్ 27:**




అంబేద్కర్ వారోత్సవాలను పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మాజీ ఎంపీ బీబీ పాటిల్, ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు తాడూరి శ్రీనివాస్, మేడ్చల్ మల్కాజ్ గిరి ఇంచార్జ్ మురళీధర్ గౌడ్ లు హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అంబేద్కర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 22 నుంచి 27 తేదీ వరకు దేశ వ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు . పేద , బడుగు వర్గాల ప్రజలకు అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయం అని వారు కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, శోభా రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్, మూడు చింతలపల్లి అధ్యక్షుడు నందల శ్రీనివాస్, తుంకుంట మున్సిపల్ అధ్యక్షులు పట్నం నరసింహ, నాయకులు నందాల శ్రీనివాస్, నర్సింహా రెడ్డి, బిర్కురీ వెంకటేష్, మాజీ అధ్యక్షుడు యాదగిరి, రాజిరెడ్డి, మామిళ్ల అశోక్, తుంకుంట నరేందర్ రెడ్డి, మల్లేష్, బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు శరత్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, మల్యాల మహేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైశ్య వికాస వేదికప్రతిభా పురస్కారాలు



ఇంటర్మీడియట్ 2025 ఫలితాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన వైశ్య విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు.. వైశ్య వికాస వేదిక లయన్ డా. కాచం సత్యనారాయణ అధ్వర్యంలో ప్రతి సం. నిర్వహిస్తున్న "ప్రతిభా పురస్కారాలు 2025" కార్యక్రమానికి ఇంటర్మీడియట్ 2025లో ప్రథమ, ద్వీతీయ సం. ఫలితాల్లో 95%, అంతకన్నా ఎక్కువ ప్రతిభ కనబరచిన వైశ్య విద్యార్థిని, విద్యార్థుల అప్లికేషన్స్ ఆహ్వానిస్తున్నాము.

**నోట్ :** ప్రతిభా పురస్కారాలు కేవలం తెలంగాణ వైశ్య విద్యార్థిని, విద్యార్థులకు మాత్రమే, ఇతరులు ఎవరు అప్లికేషన్స్ ను పంపించకండి. చివరి తేది: 10052025. Please fill your details in the given website link. https://vysyavikasavedika.com

**వివరాలకు.. లయన్ డా. కాచం సత్యనారాయణ,** ఫౌండర్ చైర్మన్ V3 News, విశ్వంభర టీవీ, విశ్వంభర దినపత్రిక, 9441 222 429. మరిన్ని వివరాలకు.. నంగునూరి రమేష్ : 98660 12985.

# జమ్ము కాశ్మీర్లో ఫహల్గాలో ఉగ్రవాద దాడులను నిరసిస్తూ నిరసన




**జయభేరి, పరవాడ:**

మండల కేంద్రం అయ్యిన పరవాడలో ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్లో ఫహల్గా లో ఉగ్రవాద దాడులను నిరసిస్తూ పరవాడ సినిమా హాల్ జంక్షన్ లో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ.. ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదుల్ని కటనింగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఉగ్రవాదుల్ని మట్టి పెట్టాలని డిమాండ్ చేశారు. అమాయక పర్యాటక ప్రజలను అత్యంత కిరాతకంగా పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద గుంపులను మట్టి పెట్టి ఇటువంటి దుశ్చర్యలకు మరోసారి పాల్పడకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని గని శెట్టి డిమాండ్ చేశారు.ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన 28 మందికి ప్రగాఢ సంతాపాన్ని సిఐటియు తెలియజేస్తుందన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబాల్ని ఆదుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాళ్లపల్లి సన్యాసినాయుడు, కన్నూరు నాయుడు, బి శ్రీను, లచ్చి బాబు తదితరులు పాల్గొన్నారు.

# మండల పార్టీ కార్యకర్తల సమావేశానికి శ్రేణులు హాజరవ్వండి

- మండల పార్టీ వైస్సార్సీపీ అధ్యక్షుడు కోన రామారావు



**జయభేరి, పరవాడ:**

మండల కేంద్రం అయ్యిన పరవాడలో సోమవారం ఉదయం ముండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు ఏర్పాటు చేస్తున్న వైస్సార్సీపీ అత్యవసర కార్యకర్తల సమావేశానికి మండల నాయుకులు కార్యకర్తలు హాజరువ్వాలని వైస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షుడు కోనరామారావు ప్రతిక ప్రకటన విడుదల చేశారు.ఈ మండల పార్టీ సమావేశం నకు ముఖ్య అతిదిగా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే మరియు నియోజకవర్గ సమన్వయకర్త అయిన అన్నంరెడ్డి అదీప్ రాజ్ హాజరుకానున్నారు కావున ఈ యొక్క సమావేశమునకు మండల వైస్ ఎంపీపీలు,,మండల పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ సర్పంచ్ లు, ఎంపీటీసులు, మాజీ సర్పంచ్,లు మాజీ ఎంపీటీసీ లు పార్టీ పదవులలో వున్న నాయకులు, గ్రామ పార్టీల అధ్యక్షులు, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ మహిళా నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనాలని అన్నారు.



# వాటర్ ట్యాంకర్లే దిక్కు

■ ప్రమాదంలో హైదరాబాద్ అడుగంటిన భూగర్భ జలాలు

✍ **జయభేరి, హైదరాబాద్ :**

విశ్వనగరంగా ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ లో నీటి కష్టాలు మొదలయ్యాయి చాలా చోట్ల భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. జనవరి నుంచి మార్చి నెలాఖరుకే గ్రేటర్ లో భూగర్భ జలాలు 25 మీటర్ల కంటే ఎక్కువ లోతుకు చేరాయి. మే చివరి నాటికి ప్రమాదకర స్థాయిలో నీటి నిల్వలు మరింత పడిపోతాయని భూగర్భశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. వచ్చే నెలలో ఎండలు మరింత ముదిరే ప్రమాదం ఉన్నందున ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ ప్రజలు నిత్యం ఎన్నోరకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఓవైపు ట్రాఫిక్ రద్దీ, అకాల వర్షాలు, వరదలు అయితే తాజాగా నగర వాసులకు మరో కష్టం వచ్చి పడింది. హైదరాబాద్ నగరంలో భూ గర్భ జలాలు అడుగంటినట్లు అధికారులు చెబుతున్నారు. గతేడాది జనవరితో పోలిస్తే.. ఈ ఏడాది జనవరిలో చాలా వరకు భూగర్భ జలాలు అడుగంటినట్లు గుర్తించారు. కూకట్ పల్లి ప్రాంతంలో అత్యధికంగా 25.9 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు వెళ్లినట్లు అధికారులు అంచనా వేశారు. మరోవైపు కూకట్ పల్లి జోన్‌లో భారీ భవనాల నిర్మాణం వల్ల నీటి లభ్యత తగ్గిపోతుందని స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మే చివరినాటికి ఇక్కడ పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉండే అవకాశం ఉందని భూగర్భజల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

మరోవైపు కూకట్ పల్లి జోన్‌లో భారీ భవనాల నిర్మాణం వల్ల నీటి లభ్యత తగ్గిపోతుందని స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మే చివరినాటికి ఇక్కడ పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉండే అవకాశం ఉందని భూగర్భజల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగర వ్యాప్తంగా 53 ప్రాంతాల్లో విశ్లేషించగా.. 33 ప్రాంతాల్లో భూగర్భ జలాలు తగ్గాయి. 2024 జనవరి కంటే జలాలు అడుగంటిపోగా మరో 20 ప్రాంతాల్లో మెరుగ్గా ఉన్నట్లు వెల్లడించారు. 2024 డిసెంబరు, ఈ ఏడాది జనవరి చివరి నాటికి హైదరాబాద్ నగరంలో 0.58 మీటర్ల మేర భూగర్భ జలాలు తగ్గినట్లు గుర్తించారు.

మరోవైపు ఎర్రగడ్డ, యాప్రాల్, ఫతేనగర్, దూలపల్లి, శంబీపూర్, చెంగిచెర్ల, చాంద్రాయణగుట్ట, మేడిపల్లి, హస్మత్‌పేట, గుండ్ల పోచంపల్లి, ఉప్పల్, పటాన్‌చెరు, రామచంద్రాపురం, మేడిపల్లి, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్‌లో 10 మీటర్లు కంటే ఎక్కువ లోతున భూగర్భ జలాలు పడిపోయినట్లు తెలిపారు. ప్రతీ వేసవిలో బోర్లు ఎండిపోతుండటం వల్ల నీటి కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయని నగర ప్రజలు వాపోతున్నారు.

# బ్యాన్ కీరవాణి..





✍ **జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 27:**

గత కొద్దిరోజుల నుండి ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి పై పలు ఆరోపణలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. మ్యూజిక్ డైరెక్టర్ గా ఎంతో బిజీ గా గడుపుతున్న ఆయన, ఈటీవీ షో లో 24 సీజన్స్ ని పూర్తి చేసుకున్న 'పాడుతా తీయగా' సింగింగ్ షోలో న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నాడు. ఈ షో ద్వారా రీసెంట్ గానే ఎలిమినేట్ అయినా ప్రవస్తి కీరవాణి, చంద్రబోస్ , సునీత వంటి వారిపై తీవ్రంగా విరుచుకుపడిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ వ్యవహారం పై కీరవాణి ఇప్పటి వరకు ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. దశాబ్దాల నుండి ఇండస్ట్రీ లో ఉంటున్న కీరవాణి పై ఇప్పటి వరకు ఇలాంటి సంచలన ఆరోపణలు ఎవ్వరూ చెయ్యలేదు. ఆ అంశంపై కీరవాణి కి సపోర్ట్ చేసే వాళ్ళు కొంత మంది ఉంటే, వ్యతిరేకించే వాళ్ళు కూడా కొంతమంది ఉన్నారు.కానీ కీరవాణి ఒక సింగింగ్ షోలో క్రిస్టియన్ మతాన్ని పొగుడుతూ హిందూ, ఇతర మతాలను అగౌరవపరిచాడు అంటూ కొన్ని హిందూ సంఘాలకు చెందిన ప్రముఖులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇంతకు ఆయన ఏమన్నాడంటే 'నేను అన్ని మతాలను సమానంగా గౌరవిస్తాను. కానీ క్రిస్టియన్ మతం అంటే కొంచెం ఎక్కువ ఇష్టం. ఎందుకంటే కేవలం ఈ మతం లో మాత్రమే క్షమించే తత్త్వం ఉంటుంది. మిగతా మతాల్లో అది కనపడదు' అంటూ చెప్పుకొచ్చాడు. దీనిపై నెటిజెన్స్ మామూలు రేంజ్



లో ఫైర్ కాలేదు. ముఖ్యంగా హిందూ మతానికి సంబంధించిన వారు అయితే కీరవాణి ని ఏకిపారేస్తున్నారు. ఇతని సినిమాలు బ్యాన్ చేయాలి అంటూ ట్వీట్స్ వేస్తున్నారు. ఒక గురువును కీరవాణి ని ఉద్దేశిస్తూ మాట్లాడిన కొన్ని మాటలు ఇప్పుడు సోషల్ మీడియా లో సంచలనంగా మారాయి. ఇంతకు అతను ఏమి మాట్లాడాడో క్రింది వీడియో లో చూడండి.ఇక కీరవాణి ప్రస్తుతం చేస్తున్న సినిమాల విషయానికి వస్తే మెగాస్టార్ చిరంజీవి తో 'విశ్వంభర' చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తి అయ్యింది. రీసెంట్ గానే 'రామ రామ' అనే పాట కూడా విడుదలై మంచి రెస్పాన్స్ ని సొంతం చేసుకుంది. అదే విధంగా పవన్ కళ్యాణ్ 'హరి హర వీరమల్లు' చిత్రానికి కూడా ఆయన సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే రెండు పాటలు విడుదలై ఆడియన్స్ నుండి మంచి రెస్పాన్స్ ని సొంతం చేసుకుంది. ఈ రెండు కాకుండా ప్రస్తుతం పాన్ వరల్డ్ చిత్రం మహేష్ బాబు, రాజమౌళి చిత్రానికి కూడా ఈయనే సంగీత దర్శకుడు.




# అమల్లోకి హెచ్ఎండీఏ బిల్డ్ నౌ సేవలు

✍ **జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 27 :**





భవన నిర్మాణలు, లేఔట్ల అనుమతుల మంజూరు విషయంలో తెలంగాణ ప్రభుత్వం సరికొత్త సంస్కరణలు తీసుకువచ్చింది. వేగంగా, సులభంగా అనుమతులు పొందేలా 'బిల్డ్ నౌ' అప్లికేషన్ సేవలను ప్రవేశ పెట్టింది. మొదట్లో జీహెచ్ఎంసీ పరిధిలోనే ఈ సేవలు అందబాటులో ఉండగా... తాజాగా హెచ్ఎండీఏ పరిధిలోనూ ఈ సేవలు ప్రారంభమయ్యాయి.టీజీ బీపాస్ ద్వారా భవన నిర్మాణాలు, లేఔట్లకు అనుమతులు వచ్చేవి. అయితే ఇందులో ఇబ్బందులకు పూర్తిస్థాయిలో చెక్ పెట్టడంతో పాటు అత్యంత వేగంగా అనుమతులు ఇచ్చేలా తెలంగాణ ప్రభుత్వం 'బిల్డ్ నౌ' వ్యవస్థను తీసుకువచ్చింది. తొలుత ఈ విధానాన్ని జీహెచ్ఎంసీ పరిధిలో అమలు చేయగా.. సత్ఫలితాలు వచ్చాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే ఈ అప్లికేషన్ ప్రత్యేకతలు, వివరాలెంటో ఇక్కడ తెలుసుకోండి.

**'బిల్డ్ నౌ' అప్లికేషన్ సేవలు - ముఖ్యమైన అంశాలు:**

రాష్ట్రంలో భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం 'బిల్డ్ నౌ' అనే అప్లికేషన్ తీసుకువచ్చింది.ఈ అధునాతన అప్లికేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా ఈ సేవలను జీహెచ్ఎంసీ పరిధిలో అమలు చేశారు. దీని ద్వారానే దరఖాస్తులను స్వీకరించి_ _ _ భవన నిర్మాణ అనుమతులను మంజూరు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చైన్, ఆగ్మెంటెడ్ రియాలిటీ, ఆటోమేషన్ వంటి సాంకేతికతను ఉపయోగిస్తారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా అత్యంత వేగంగా అనుమతులు మంజూరు చేయడమే 'బిల్డ్ నౌ' సేవల ముఖ్య ఉద్దేశ్యం. ప్రస్తుతం HMDA పరిధిలోనూ ఈ అప్లికేషన్ ద్వారానే అనుమతులు మంజూరు చేసేలా ఆదేశాలు జారీ అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మన్సిపాలిటీల్లోనూ ఈ సేవలు అమలు చేసేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ అప్లికేషన్ ద్వారా వేగంగా ప్రాసెస్ పూర్తవుతుంది. అనుమతి ప్రక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ ఫేస్ అని అధికారులు చెబుతున్నారు. గతంలో భవన నిర్మాణ అనుమతులు వారం నుంచి నెలరోజుల్లో వచ్చేవి. అయితే ఈ అప్లికేషన్ ద్వారా అత్యంత వేగంగా... నిమిషాల వ్యవధిలోనే ఔట్ పుట్ ఉంటుంది. జీబీపాస్‌లో ఇన్‌స్టంట్ అప్రూవల్‌కు, మిగతా అనుమతులకు వేర్వేరు విండోస్ ఉండేవి. కానీ బిల్డ్ నౌలో అన్నింటికీ ఒకే విండోతో త్వరితగతిన అనుమతులు జారీ అవుతాయి. భవన నిర్మాణం పూర్తయ్యాక ఎలా ఉంటుందో కూడా త్రీడీలో డిస్ ప్లే అవుతుంది. ఇప్పటి వరకు డ్రాయింగ్స్ పరిశీలనకే ఎక్కువ రోజులు పట్టేది. కానీ ఎలాంటి భవనాలకైనా ఈ కొత్త అప్లికేషన్ ద్వారా నిమిషాల్లోనే పరిశీలన పూర్తవుతుంది. ప్రతి అప్లికేషన్ ను ధృవీకరించి ట్రాక్ చేసేందుకు బ్లాక్ చైన్ టెక్నాలజీ అవకాశం కల్పిస్తుంది. ఎలాంటి లోపాలు లేకుండా పని చేసేలా ఈ బిల్డ్ నౌ అప్లికేషన్ ను రూపొందించారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, టీడీసీపీ, ఇతర స్థానిక సంస్థలు, పట్టణాభివృద్ధి సంస్థలు, అగ్నిమాపకశాఖ, నీటిపారుదలశాఖ, రెవెన్యూ, మూసీనది అభివృద్ధి సంస్థ, తదితర శాఖలన్నీ బిల్డ్ నౌతో అనుసంధానమై ఉంటాయి.

# తెలంగాణలో పెరుగుతోన్న వడదెబ్బ మరణాలు



✍ **జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 27:**

తెలుగు రాష్ట్రాలో ఉష్ణోగ్రతలు చాలా పెరిగిపోతున్నాయి. సూర్యుడు ఏ మాత్రం జాలి, దయ, కరుణ లేకుండా తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ముఖ్యంగా తెలంగాణలో ఈ ఎండలు మరీ ఘోరంగా ఉన్నాయి. తెలంగాణలోని కొన్ని ప్రదేశాల్లో ఎండతీవ్రత 45 డిగ్రీలుగా ఉంది. దీంతో పలువురు మృత్యువాత పడుతున్నారు. వారం రోజుల్లో తెలంగాణలో హీట్ స్ట్రోక్ వల్ల దాదాపు 11 మంది చనిపోయారని రిపోర్ట్స్ చెప్తున్నాయి. అందుకే ప్రజలు హీటోస్ట్రోక్పై అవగాహన కలిగి ఉండాలని సూచిస్తున్నారు నిపుణులు. వేసవి కాలంలో వడదెబ్బను చాలామంది ఎదుర్కొంటారు. అయితే సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే అది ప్రాణాంతకమవుతుందని గుర్తించుకోవాలి. చాలామంది తెలియక దాని గురించి పెద్దగా పట్టించుకోరు. కానీ దానికి ప్రాణాలు హరించే సత్తా ఉందని తెలుసుకోవాలి. అందుకే హీట్ స్ట్రోక్ రాకుండా ఉండేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వడదెబ్బ వస్తే ఏమి చేయాలో.. ఎలాంటి టిప్స్ ఫాలో అవ్వాలో ఇప్పుడు చూసేద్దాం. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు లేదా ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నప్పుడు.. శరీర ఉష్ణోగ్రతల్లో మార్పులు సంభవిస్తాయి. అవి హీట్ట్రోస్కి దారితీస్తాయి. ఎండలో తిరిగినప్పుడు లేదా.. ఎండలో ఎక్కువ పని చేసినప్పుడు ఇలా జరుగుతుంది. సాధారణంగా ఉండాల్సిన దానికంటే ఎక్కువగా శరీర ఉష్ణోగ్రతలు మారిపోయి వడదెబ్బకు దారితీస్తాయి. మేజర్ కేస్లలో హీట్ స్ట్రోక్ మెదడు, గుండె, మూత్రపిండాలు, కండారలపై తీవ్రమైన ప్రభావం

## వడదెబ్బ



చూపించి మృత్యువుకు దారి తీస్తాయి.

**వడదెబ్బకు కారణాలివే..**

అధిక ఉష్ణోగ్రతల్లో బయటకు వెళ్లడం, పని చేయడం వడదెబ్బకు దారితీస్తాయి. శరీరానికి కావాల్సిన నీటిని తీసుకోనప్పుడు.. డీహైడ్రేషన్ వల్ల కూడా హీట్ స్ట్రోక్ వస్తుంది. ఎండ ఎక్కువగా ఉన్న సమయాల్లో ఎక్కువగా శారీరకంగా కష్టపడినా కూడా దీని బారిన పడతారు. బిగుతుగా ఉండే డ్రెస్లు కూడా శరీరానికి గాలిని అందించకుండా ఉక్కబోతను పెంచి వడ దెబ్బ సమస్యలను రెట్టింపు చేస్తాయి. వివిధ ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి కూడా వడదెబ్బ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

**వడదెబ్బ లక్షణాలివే..**

శరీర ఉష్ణోగ్రత సడెన్గా పెరిగిపోతుంది. $104^{0}$F లేదా $40^{0}$C దాటిపోతుంది. చర్మం ఎర్రగా, వేడిగా మారుతుంది. ఎక్కువ చెమట రావడం వల్ల పొడిబారిపోతుంది కూడా. గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస తీసుకోవడంలో సమస్యలు కూడా వడదెబ్బ లక్షణాలే. తీవ్రమైన తలనొప్పి, కళ్లు తిరగడం, కన్ఫ్యూజన్ ఎక్కువ అవ్వడం, వాంతులు, కండరాలు వీక్గా మారడం, నడవలేకపోవడం కూడా హీటోస్ట్రోక్ లక్షణాలని చెప్తున్నారు నిపుణులు.

**వడదెబ్బ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకపోవడమే మంచిది. ముఖ్యంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు ఇంట్లోనో లేదా ఆఫీస్లోనో ఉండండి. వీలైనంత వరకు నీటిని తాగండి. మీకు దాహంగా లేకున్నా శరీరానికి నీటిని అందించండి. హైడ్రేషన్ని అందించే ఫుడ్స్ కూడా తినొచ్చు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే వదులుగా, కంఫర్ట్గా ఉండే దుస్తులు వేసుకోండి. తలకు కచ్చితంగా క్యాప్ పెట్టుకోండి. లేదా స్కార్ఫ్ కట్టుకుని కళ్లకు షేడ్స్ పెట్టుకోండి. సన్స్క్రీన్ కచ్చితంగా ఉపయోగించాలి. దీనివల్ల శరీరం కూలింగ్ లక్షణాలు పొంది హీట్ బర్న్స్ రాకుండా చేస్తుంది. చల్లని నీటితో స్నానం చేయండి. వీలైనంతవరకు కూల్గా ఉండేందుకు ట్రై చేయండి. వేడి ఎక్కువగా ఉన్నసమయంలో శారీరక శ్రమ ఎక్కువగా లేకుండా చూసుకోండి. పిల్లలు, ఆరోగ్య సమస్యలున్నవారు, వృద్ధులు మరింత జాగ్రత్తగా ఉండాలి.

**హీట్ స్ట్రోక్ వస్తే ఫాలో అవ్వాల్సిన టిప్స్..**

ఒకవేళ ఎవరైనా వడదెబ్బతో ఇబ్బంది పడుతుంటే వారికి వెంటనే ఫస్ట్ ఎయిడ్ అందించాలి. బాధిత వ్యక్తిని ముందు నీడలోకి తీసుకెళ్లాలి. శరీరంపై బిగుతుగా ఉన్న దుస్తులు తీసేయాలి. చల్లని నీటిని కాకుండా నార్మల్ నీటిని చిన్న చిన్నగా వ్యక్తికి అందించాలి. గాలి ఆడేలా చూసుకోవాలి. వెంటనే వైద్యుల దగ్గరికి తీసుకెళ్తే మరీ మంచిది. సరైన జాగ్రత్తలు తీసుకుంటే వడదెబ్బ రాకుండా చూసుకోవచ్చు. కానీ మీకు వడదెబ్బ వస్తుందని అనిపించిన వెంటనే నీడ ఉండే ప్రదేశాలకు వెళ్లిపోండి. తగినంత నీటిని అందించడం వల్ల శరీరంలోని ఉష్ణోగ్రతలు అదుపులో ఉంటాయి. మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రాణాలు పోయే ప్రమాదముంది. కాబట్టి వీలైనంత వరకు నిపుణుల సూచనలు ఫాలో అయిపోండి.





# అమానుషంగా కుక్కి ఆవుల రవాణా

✍ **జయభేరి, ఆదిలాబాద్:**

ఇచ్చోడ మండలం గాంధీనగర్ గ్రామం వద్ద అతి క్రూరంగా పశువులను అక్రమ రవాణా చేస్తున్న లారీను డ్రైవర్ నడి రోడ్డుపై విడిచి పెట్టి పారిపోయాడు. అనుమానం వచ్చి పోలీసులు లారీని తనిఖీ చేయగ దయనీయమైన స్థితిలో 42 ఎద్దులు, 10 ఆవులు వున్నాయి. అతి క్రూరంగా పశువులను లారిలో కుక్కడంతో ఊపిరి ఆడక ఒక ఆవు మృతి చెందింది. మరికొన్ని పశువులు అస్వస్థతకు గురయ్యాయి. పశువులకు ప్రథమ చికిత్స చేయించి, గోశాలకు తరలించారు. పశువుల అక్రమ రవాణాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కలకలం రేపిన జంట హత్యలు

✍ **జయభేరి, గాజువాక:**

దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధి రాజీవ్ నగర్ లో భార్యాభర్తల జంట హత్యలు స్థానికంగా కలకలం రేపింది. అత్యంత కిరాతకంగా రిటైర్డ్ డాక్ యార్డ్ ఉద్యోగి యోగేంద్ర బాబు అతని భార్య లక్ష్మిని కత్తులతో దాడి చేసి నిందితుల పరారయ్యారు. బెడ్ రూమ్ లో ఉన్న భార్య లక్ష్మీని గొంతు కోసి కిరాతకంగా హత్య చేశారు. సంఘటనా స్థలం పరిసరాల ప్రకారం చూస్తే బెడ్ రూమ్ లో ఉన్న భార్య లక్ష్మి ఒంటి పైన నగలు దోచుకు వెళ్తూ అడ్డు వచ్చిన భర్త రిటైర్డ్ డాక్ యార్డ్ ఉద్యోగి యోగేంద్ర పై ఎనిమిది కత్తిపోట్లును పోలీసు గుర్తించారు. గురువారం సాయంత్రం 8:30 నుండి 9:30 ప్రాంతంలో ఆ ఇంట్లో నుండి కాపాడమని, రక్షించమని కేకలు కూడా వినిపించాయి అని స్థానికులు చెబుతున్నారు. భార్యాభర్తల మధ్య గొడవ అనుకుని మృతుడు యోగేంద్ర కేకలను స్థానికులు పట్టించుకోలేదు. నాలుగు రోజులు హైదరాబాదులో కార్యక్రమానికి వెళ్లి వచ్చి భార్యాభర్తల హత్యకు గురయ్యారు. కుమారుడు, కుమార్తె అమెరికాలో సెటిల్ అవ్వగా యోగేంద్ర బాబు లక్ష్మి దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధి రాజీవ్ నగర్ లో నివాసం ఉంటున్నారు. శుక్రవారం సాయంత్రం నాడు మేనల్లుడు ఇంటికి వచ్చి చూడగా, ఇంటి బయట తలుపులకు తాళం వేసి ఉండడం గమనించాడు.. కాసేపటికి స్థానికులు మేనల్లుడికి సమాచారం అందించడంతో వచ్చి చూడగా రక్తపుమడుగులో యోగేంద్ర బాబు, లక్ష్మి ఉండటం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలు లక్ష్మీ ఒంటిపై నగలను కూడా దుండగులు మాయం చేశారు. పక్కా ప్లాన్ తో ఒంటరిగా ఉన్న వృద్ధ దంపతులపై దుండగులు దాడి చేసి బంగారం నగలు ఎత్తుకుపోయారని స్థానికులు చెబుతున్నారు. యోగేంద్ర బాబు ఇంటి ముందర ఉన్న స్కూటీ లేకపోవడంతో కేసులో మరో ట్విస్ట్ నెలకొంది. నిందితులు హత్య చేసి, తర్వాత ఇంటికి తాళం వేసి స్కూటీపై పరారైనట్టు కూడా పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో భావిస్తున్నారు. నిందితులు వెంట తెచ్చుకున్న కత్తులను కూడాను తీసుకువెళ్లిపోవడం గమన్హారం.

05
జయభేరి సినిమా
27-04-2025
ఆదివారం
jayabheridaily.com



## దర్శకుడిగా శైలేష్ ప్రతిభ చూస్తారు

' 'హిట్ 3' ప్రమోషన్ కంటెంట్ అదిరిపోయింది. దానికి తగ్గట్టే సినిమా కూడా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నా. వందశాతం సక్సెస్ ఉన్న ప్రొడ్యూసర్ ప్రశాంతి తిపిర్నేని. ఈ సినిమా కూడా హిట్.. నోడౌట్. 'హిట్' ఫ్రాంచైజీలో ఎన్ని సినిమాలైనా చేయొచ్చు. ప్రయత్నిస్తే శైలేష్ చేయగలరు. నాని నా అంచనాలను మించి ఎదిగాడు. ఇంకా ఎదగాలని ఆశిస్తున్నా.' అని అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి అన్నారు. అగ్రహీరో నాని అప్ కమింగ్ సినిమా 'హిట్: ది 3rd కేస్'. శ్రీనిధిశెట్టి కథానాయిక. దర్శకుడు శైలేష్‌కొలను 'హిట్' ఫ్రాంచైజీలో ఇది మూడో సినిమా. ప్రశాంతి తిపిర్నేని, నాని కలిసి నిర్మించారు. మే 1న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్ లో అతిథిగా వచ్చిన రాజమౌళి పై విధంగా స్పందించారు. హీరో నాని మాట్లాడుతూ – ' ఒక థ్రిల్లర్, ఒక కమర్షియల్ మాస్ సినిమా కలిస్తే ఎలా ఉంటుందో 'హిట్ 3' అలా ఉంటుంది. దర్శకుడిగా శైలేష్ స్ట్రెంత్ ఏంటో మే 1న చూస్తారు. ఒక అద్భుతమైన థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నామని ప్రామిస్ చేస్తున్నా. షానుజాన్ కెమెరా ఈ సినిమాకు మెయిన్ పిల్లర్. మిక్కీ.జె.మేయర్ తన ఆర్ఆర్‌తో ప్రాణం పోశారు. మృదులగా శ్రీనిధి అద్భుతంగా చేసింది. మే 1న సినిమాపై మనకున్న ప్రేమను దేశం మొత్తం వినిపించేలా చేద్దాం.' అని నాని చెప్పారు. ఇంకా రమా రాజమౌళి, విశ్వక్‌సేన్, అడివి శేషు, డైరెక్టర్ రామ్ జగదీష్, డీవోపీ సానుజాన్ వర్గీస్, కోమలి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిజీగా ఉన్నా.. మరో తేదీ ఇవ్వండి

### ఈడీని కోరిన సినీనటుడు మహేశ్‌బాబు



సాయిసూర్య డెవలపర్స్, సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీల మనీలాండరింగ్ కేసులో ప్రముఖ సినీనటుడు మహేశ్‌బాబు షూటింగ్ వల్ల సోమవారం విచారణకు హాజరు కాలేకపోతున్నానని, మరో తేదీని ఇవ్వాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి ఆదివారం లేఖ రాశారు. దీనిపై ఈడీ స్పందించాల్సి ఉంది. మహేశ్‌బాబు సాయిసూర్య డెవలపర్స్ సంస్థకు ప్రచారకర్తగా ఉన్నారు. అందుకు రూ.5.9 కోట్ల చెల్లించినట్టు ఈడీ ఆధారాలు సేకరించింది. దీంతో మహేశ్‌బాబు తన పాన్‌కార్డ్, బ్యాంక్ అకౌంట్ల పాస్‌బుక్స్‌తో విచారణకు హాజరుకావాలని ఈడీ నోటీసులు ఇచ్చింది. రాజమౌళి దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబీ29 సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటంతో విచారణకు ఇప్పుడు రాలేనని మహేశ్ ఈడీకి విజ్ఞప్తి చేశారు. సాయిసూర్య డెవలపర్స్, భాగ్యనగర్ ప్రాపర్టీస్ సంస్థలు అక్రమ లావాదేవీలకు సంబంధించి 100 కోట్ల రూపాయలకు బాధితులను మోసం చేశాయని ఆరోపణలు ఉన్నాయి.



## దగ దగలాడే రకుల్ అందాల సెగలు..!

రకుల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ అమ్మడు సొంతం. ఒకప్పుడు టాలీవుడ్ నే షేక్ చేసిన ఈ చిన్నది. తర్వాత తెలుగులో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ చెక్కేసి,అక్కడే బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నాని వివాహం చేసుకొని, సంతోషంగా లైఫ్ లీడ్ చేస్తుంది ఈ బ్యూటీ. తాజాగా చీరలో ఉన్న అందమైన ఫొటోలు షేర్ చేసింది. కెరటం సినిమాతో వెండితెరకు పరిచయమైన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది ఈ బ్యూటీ. అనతి కాలంలోనే తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకొని వరస సినిమాలతో టాలీవుడ్‌నే షేక్ చేసింది. కరెంట్ తీగ, సరైనోడు, ధృవ, కిక్2 బ్రూస్ లీ, నాన్నకు ప్రేమతో ఇలా చాలా సినిమాల్లో స్టార్ హీరోల సరసన నటించి స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది ఈ ముద్దుగుమ్మ. తర్వాత బాలీవుడ్ వైపు వెళ్లి అక్కడ కూడా తన గ్లామర్‌తో మంచి ఫేమ్ సంపాదించుకుంది. అంతే కాకుండా బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నాని ప్రేమించి పెళ్లి చేసుకుంది. మరో వైపు బిజినెస్‌లు చూసుకుంటూ చాలా బిజీగా గడిపేస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా డిఫరెంట్ స్టైల్లో చీర కట్టి, అందమైన జ్యువెల్లరీ ధరించి తన అందాలతో కుర్రకారును మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి.



## చేసిన సినిమాలన్నీ ఫ్లాప్..

రాజకీయ ఫ్యామిలీ నుంచి ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. దాదాపు 16 ఏళ్ల సినీప్రయాణం ఇప్పటివరకు కేవలం ఒక్క హిట్టు మాత్రమే అందుకుంది. అందం, అభినయంతో మంచి మార్కులే కొట్టేసింది. కానీ నటిగా అవకాశాలకు మాత్రం ఆమడ దూరంలోనే ఉండిపోయింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ప్రస్తుతం సినీరంగంలో నటీనటులుగా కొనసాగుతున్న స్టార్స్ దాదాప రాజకీయ కుటుంబాల నుంచి వచ్చినవారే. భూమి పెడ్నేకర్, ఆయుష్ శర్మ, అరుణోదయ్ సింగ్ వంటి నటులు తమ కుటుంబ వారసత్వాన్ని వదిలి సినిమా పరిశ్రమకు తిరిగి వచ్చారు. వీరిలో కొందరు మాత్రమే సినిమాల్లో విజయం సాధించగలిగారు. మరికొందరు సహాయక పాత్రలతో సరిపెట్టుకున్నారు. కానీ మనం ఇప్పుడు మాట్లాడుకోబోయే నటి మాత్రం ఇండస్ట్రీలో స్టార్స్ అందరితో కలిసి పనిచేసింది. అనేక సినిమాల్లో నటించి మెప్పించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఆమె మరెవరో కాదు హీరోయిన్ నేహా శర్మ. 2007లో చిరుత సినిమాతో సినీప్రయాణం స్టార్ట్ చేసింది నేహా శర్మ. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన ఈ మూవీకి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ తర్వాత 2009లో కుర్రాడు అనే సినిమాతో మరోసారి తెలుగు అడియన్స్ ముందుకు వచ్చింది. 2010లో హిందీ చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టింది. నేహా శర్మ రామ్ చరణ్, ఇమ్రాన్ హష్మీ వంటి స్టార్ హీరోలకు జోడిగా కనిపించింది. 2010లో వచ్చిన 'క్రూక్' చిత్రం సూపర్ హిట్ అయ్యింది. ఈ సినిమా తర్వాత నేహా శర్మకు చాలా సినిమా ఆఫర్లు రావడం ప్రారంభించాయి. కానీ 16 ఏళ్ల సినీప్రయాణంలో నేహా ఖాతాలో కేవలం ఒక్క హిట్టు మాత్రమే పడింది. ప్రస్తుతం నేహా శర్మ ఆస్తులు రూ.22 కోట్లు అని సమాచారం. నేహా తండ్రి అజిత్ శర్మ, బీహార్ శాసనసభలో భాగల్పూర్ నియోజకవర్గం నుండి అనేకసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే. నటి నేహా శర్మ 2020 నుండి చిత్ర పరిశ్రమకు దూరంగా ఉంది. కానీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది.




## మెగా ఫ్యాన్స్‌కు పండగే..

### రామ్ చరణ్ విగ్రహావిష్కరణకు ముహూర్తం ఫిక్స్..

మెగాస్టార్ చిరంజీవి వారసుడిగా సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు. రెండో సినిమా మగధీరతోనే ఇండస్ట్రీ రికార్డులు బద్దలు కొట్టాడు. పలు సూపర్ హిట్ సినిమాల్లో అద్భుతంగా తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నాడు. ఇక ఆర్ఆర్ఆర్ సినిమాతో గ్లోబల్ స్టార్ గా మారిపోయాడు చెర్రీ. ప్రపంచ వ్యాప్తంగా అతనికి అభిమానులు ఏర్పడ్డారు. కాగా సినిమా రంగంలో రామ్ చరణ్ అందించిన సేవలకు ప్రతీకగా ఇప్పుడు అతనికి అరుదైన గౌరవం దక్కనుంది. ప్రతిష్ఠాత్మక లండన్ మేడం టుస్సాడ్స్ మ్యూజియంలో రామ్ చరణ్ మైనపు విగ్రహం ఏర్పాటు కానుంది. మే9న ఈ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఆ తర్వాత విగ్రహాన్ని శాశ్వతంగా సింగపూర్ టుస్సాడ్స్ మ్యూజియంకు తరలించనున్నారు. తెలుగు సినిమా ఇండస్ట్రీకి సంబంధించి ఇప్పటివరకు సూపర్ స్టార్ మహేష్ బాబు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రెబల్ స్టార్ ప్రభాస్ విగ్రహాలను మాత్రమే మేడమ్ టుస్సాడ్స్‌లో ఏర్పాటు చేశారు. ఇప్పుడు రామ్ చరణ్ కూడా ఈ జాబితాలో చేరుతుండడంతో మెగాభిమానులు తెగ హ్యాపీగా ఫీలవుతున్నారు. కాగా రామ్ చరణ్ తో పాటు అతని పెట్ డాగ్ రైమ్ లకు సంబంధించిన కొలతలు, ఫొటోలు, వీడియోలను తీసుకుని ఈ మైనపు బొమ్మను అందంగా తీర్చి దిద్దారు.

ఇక సినిమాల విషయానికి వస్తే.. గేమ్ ఛేంజర్ మిగిల్చిన నష్టాన్ని పెద్ది సినిమాతో భర్తీ చేసేందుకు రెడీ అవుతున్నాడు రామ్ చరణ్. ఇటీవల పెద్ది నుంచి రిలీజైన టీజర్ మెగాభిమానులకు సరికొత్త కిక్ ఇచ్చింది. సినిమాపై అంచనాలు కూడా అమాంతం పెరిగిపోయాయి. ఉప్పెన ఫేమ్ బుచ్చి బాబు సనా తెరకెక్కిస్తోన్న ఈ మెగా మూవీలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్, మీర్జాపూర్ వెబ్ సిరీస్ ఫేమ్ దివ్యేందు త్రిపాఠీ, జగపతి బాబు తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తుండడం విశేషం. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకొంటోన్న పెద్ది మూవీ వచ్చే ఏడాది వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com